బస్తా మోత..హమాలీల బతుకు వెత

* వరికోతలతో పెరిగిన పనిభారం
* 66 కిలోల బస్తాలతో నిత్యం శ్రమ
* బీమా , ఆరోగ్య భరోసా , పింఛన్ల కోసం వినతి



మన తెలంగాణ/మదనపురం: గ్రామీణ ప్రాంతాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతుండటంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద హమాలీలకు పని పెరిగింది. యంత్రాలతో కోతలు వేగంగా పూర్తవుతున్నా..ధాన్యం బస్తాల్లో నింపడం, తూకం వేయడం, లారీల్లోకి ఎత్తడం వంటి పనులన్నీ వారి శ్రమపైనే ఆధారపడి ఉన్నాయి. తెల్లవారుజామున మొదలయ్యే పని రాత్రి వరకు కొనసాగుతున్నా.. వారి బతుకుల్లో మాత్రం కష్టాలు తీరడం లేదు.ఒక్కో బస్తా 66 కిలోల బరువు ఉండటంతో వాటిని రోజుకు వందల సంఖ్యలో మోస్తూ హమాలీలు శారీరక శ్రమకు గురవుతున్నారు.ధాన్యం దుమ్ము, ధూళి మధ్య పనిచేస్తూ.. ఎండ, చలి అనే తేడా లేకుండా రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారు. నడుము నొప్పులు, భుజాల నొప్పులు వేధిస్తున్నా కుటుంబ పోషణ కోసం పనిని కొనసాగించక తప్పని పరిస్థితి. పంట చేతికొచ్చిన ఆనందంలో రైతులు ఉంటే.. ఆ ధాన్యాన్ని గమ్యస్థానాలకు చేర్చే క్రమంలో హమాలీలు మాత్రం చెమటోడుస్తున్నారు.ఇంతటి శ్రమ చేస్తున్న హమాలీలకు ప్రభుత్వపరంగా సరైన భద్రత లే దనే ఆవేదన వ్యక్తమవుతోంది. విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినా, అనారోగ్యానికి గురైనా కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని చెబుతున్నారు. తమకు ప్రమాద బీమా, ఉచిత ఆరోగ్య వైద్య భరోసా క ల్పించాలని, వయసు పైబడి పని చేయలేని స్థితికి చేరుకున్నప్పుడు ప్ర త్యేక పింఛన్లు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ధాన్యం తరలింపులో హమాలీలదే కీలక పాత్ర



‘మిషన్లతో పంట కోసి ధాన్యాన్ని సిద్ధం చేయడం ఒక ఎత్తయితే.. బస్తాలు నింపి తూకం వేసి లారీల్లోకి ఎక్కించడం మరో ఎత్తు. ఈ పనులన్నింటిలోహమాలీల పాత్ర కీలకం. వారి శ్రమ లేకుండా ధాన్యం తరలింపు సా ధ్యం కాదు. ఎండనక, వాననక కష్టపడుతు న్న వారికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చి బీ మా, ఆరోగ్య భరోసా కల్పించాలి.

ఎం. ప్రవీణ్ కుమార్ రెడ్డి, రైతు, దంతనూరు

బతుకు బండి నడవాలంటే కష్టం తప్పదు



‘గత ఇరవై ఏళ్లుగా ఇదే పనిని నమ్ముకుని జీవిస్తున్నాం. వయసు పెరుగుతున్నా 66 కిలోల బస్తాలు మోయక తప్పడం లేదు. ఉదయం పనికి వస్తే రాత్రి ఎప్పుడు ఇంటికి వెళ్తామో తెలియదు. మా శ్రమకు తగిన గుర్తింపుతో పాటు ప్రమాద బీమా, ఆరోగ్య భరోసా కల్పించాలి. వయసు మీద పడ్డాక ప్రత్యేక పింఛన్ ఇస్తే మా కుటుంబాలకు ఆసరాగా ఉంటుంది.‘

కుమ్మరి మధు, సీనియర్ హమాలీ, దుప్పల్లి

ఆస్పత్రికి వెళ్లే తీరిక కూడా ఉండదు



‘పిల్లల చదువులు, కుటుంబ ఖర్చులన్నీ మా కష్టంపైనే ఆధారపడి ఉన్నాయి. రోజంతా వందల బస్తాలు మోస్తూ పనిచేస్తాం. దుమ్ము, ధూళి, ఎండలో పనిచేయడం వల్ల తరచూ అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. పని ఒత్తిడితో ఆస్పత్రికి వెళ్లే తీరిక కూడా ఉండదు. మాకు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడకుండా బీమా, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి.‘

తిరుపతయ్య, హమాలీ, మదనపురం

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు



మన తెలంగాణ/దోమలపెంట: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిపై నల్లమల అటవీ ప్రాంతంలోని ఎర్ర కురువ సమీపంలో నవంబర్ 22న రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ఘటనలో అయ్యప్ప స్వామి సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.నల్లమల అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

పేకాటరాయుళ్లపై పోలీసుల దాడులు

రెండు కార్లు, ఆరు సెల్‌ఫోన్లు, రూ.6,600 నగదు స్వాధీనం



మన తెలంగాణ/వెల్దండ:మండల పరిధిలో పేకాట ఆడుతున్న ఆ రుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు తిమ్మినోనిపల్లి గ్రామ శివారులోని కొత్త చౌరస్తా సమీపంలో, తిరుపతి బైపాస్ రోడ్డు పక్కన ఉన్న మామిడి తోటలో పేకాట ఆడుతున్నట్లు వారికి సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు కుమ్మరి దశరథ్ (లేమూరు), బస్సు చిన్నారెడ్డి, బొజ్జ విద్యాసాగర్‌రెడ్డి (తుమ్మలూరు), జాపాల బాబురావు (తుక్కుగూడ), కట్టగల మహేందర్ (తుమ్మలూరు), ఇరుగమల్ల నరసింహ (రాచలూరు)గా గుర్తించారు. వారి వద్ద నుంచి రెండు స్విఫ్ట్ కార్లు, ఆరు సెల్‌ఫోన్లు, రూ.6,600 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పేకాట, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

అడవి పంది దాడిలో గీత కార్మికునికి గాయాలు

మన తెలంగాణ/వెల్దండ: మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామానికి చెందిన సత్తూరి జంగయ్య గౌడ్ అనే గీత కార్మికుడికి అడవి పంది దాడిలో తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతం లో కల్లుగీత వృత్తి చేసే జంగయ్య గౌడ్ గ్రామ సమీపంలోని వ్యవ సా య పొలాల్లో కళ్లు గీసేందుకు వెళ్లారు. అక్కడ అడవి పందిని గమనించిన కుక్కలు దాన్ని వెం బడించాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న అడవి పంది ఒక్కసారిగా జంగయ్య గౌడ్‌పై దాడి చేసింది. స్థానికులు గమనించి కర్రల సాయంతో అడవి పందిని తరిమివేశారు. అప్పటికే జంగయ్య గౌడ్ తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతుండటంతో 108 సాయంతోవెల్దండ సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో దుప్పల్లి చిన్నారికి స్వర్ణ పతకం



మన తెలంగాణ/మదనపురం: రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన చిన్నారి శాన్వి స్వర్ణ పతకం సాధించినట్లు కోచ్ శివ యాదవ్ తెలిపారు. జడ్చర్లలోని బీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పోటీల్లో బ్లాక్ బెల్ట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తరఫున శాన్వి పాల్గొన్నారు. అండర్12 బాలికల కటా విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారని శివ యాదవ్ పేర్కొన్నారు. తొలి ప్రయత్నంలోనే పతకం సాధించడం అభినందనీయమన్నారు.విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కరాటే శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. శాన్వి విజయంపై సీనియర్ మాస్టర్లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపినట్లు వెల్లడించారు.

చారిత్రక పాలిటెక్నిక్ కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తాం

రూ.10 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టనున్న ప్రభుత్వం

మార్నింగ్ వాక్‌లో కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

మన తెలంగాణ/వనపర్తి ప్రతినిధి: వనపర్తి పట్టణంలోని చారిత్రక పాలిటెక్నిక్ కళాశాలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా కళాశాలను సందర్శించి భవన పరిస్థితులను పరిశీలించారు.కళాశాల పునరుద్ధరణకు ప్రభుత్వం ఇప్పటికే రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు మేఘారెడ్డి చెప్పారు. పట్టణానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే ఇలాంటి చారిత్రక కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.భవనానికి పూర్వవైభవం తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కళాశాల ఆవరణలో క్రికెట్ ఆడుతున్న విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కాసేపు క్రికెట్ ఆడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, జనరల్ సెక్రటరీ బ్రహ్మచారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వాల్య నాయక్, ఎస్ఎల్ఎన్ రమేష్, లక్కాకుల సతీష్, పెబ్బేరు మండల అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి, కౌన్సిలర్లు పరుశు రాం, క్రాంతి గౌడ్, రవి యాదవ్, పాల రవి, రఘు యాదవ్, రాజు యాదవ్, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాలనలో సుభిక్షంగా ప్రజలు

ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



మన తెలంగాణ/వెల్దండ: వెల్దండ మండల కేంద్రానికి చెందిన అన్నెపు లక్ష్మమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా ఆదివారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. లబ్ధిదారులు నాణ్యతతో ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు.లబ్ధిదారురాలు అన్నెపు లక్ష్మమ్మ మాట్లాడుతూ.. ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు మారేపల్లి మంజుల శ్రీను, ముదికొండ కవిత రమేష్, పిల్లి దేవేందర్, ఎస్.శేఖర్, నాయకులు ఎండి రషీ ద్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదేపల్లి మల్లయ్య, బొక్కల శ్రీనివాస్, మట్ట భారత్, గడ్డం వెంకటయ్య, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల ఆరోగ్యానికి సహజ ప్రసవాలే శ్రేయస్కరం

ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం: ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తిలో సహజ ప్రసవాలపై అవగాహన ర్యాలీ



మన తెలంగాణ/వనపర్తి ప్రతినిధి: తల్లీబిడ్డల ఆరోగ్యానికి సహజ ప్రసవాలు మేలు చేస్తాయని, దీనిపై అందరికీ అవగాహన అవసరమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తిలో నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి ర్యాలీ వివేకానంద, ఇందిరాగాంధీ, రాజీవ్ చౌరస్తాల మీదుగా డిపో రోడ్డు గుండా బస్టాండ్‌కు చేరుకుంది. బస్టాండ్‌లో ప్రయాణికులకు సహజ ప్రసవాల ప్రాధాన్యం, తల్లీబిడ్డలకు ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. సహజ ప్రసవంతో తల్లి త్వరగా కోలుకునే అవకాశముందని, శస్త్రచికిత్స నొప్పులు, ఇన్ఫెక్షన్లు, ఇతర సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెప్పారు. వైద్యపరంగా అవసరమైనప్పుడే సిజేరియన్ ఎంచుకోవాలని, గర్భిణుల భయాలు తొలగించి వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, జనరల్ సెక్రటరీ బ్రహ్మచారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వాల్య నాయక్, ఎస్ఎల్ఎన్ రమేష్, లక్కాకుల సతీష్, పెబ్బేరు మండల అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరచింతలో పనిచేయని సీసీ కెమెరాలు

పనిచేయని కెమెరాలతో పట్టణ భద్రతకు ముప్పు

పోలీసుల పర్యవేక్షణ ఎక్కడ?



మన తెలంగాణ/అమరచింత: అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని సీసీ కెమెరాల్లో చాలా వరకు పనిచేయకపోవడంతో పట్టణ భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణకు ముప్పు ఏర్పడిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కెమెరాలు ఉన్నా లేనట్టుగా మారాయని స్థానికులు అంటున్నారు. రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఉన్న కెమెరాలు కూడా పనిచేయడం లేదని చెబుతున్నారు. గతంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో వ్యాపారుల సహకారంతో కొత్త కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు సమాచారం. సంఘం నుంచి రూ.లక్ష, మిగతా మొత్తాన్ని పోలీసుల తరఫున సమకూర్చుతామని అప్పటి ఎస్సై సంఘం అధ్యక్షుడికి తెలిపినట్లు వ్యాపార వర్గాలు వెల్లడించాయి. వ్యాపారులు రూ.లక్ష అందించినట్లు తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన నాణ్యతలేని కెమెరాలు కొద్దికాలానికే పాడయ్యాయని అప్పటి ఎస్సైకి చెప్పినట్లు పేర్కొన్నారు. పోలీసుల ఖాతాలో నిధులు జమ చేసిన తర్వాతే డబ్బులు ఇస్తామని అధ్యక్షుడు చెప్పడంతో, రూ.లక్షను తిరిగి తీసుకెళ్లాలని ఎస్సై సూచించినట్లు వ్యాపార వర్గాలు వెల్లడించాయి. నిధులు జమ అయిన తర్వాత ఫోన్ చేస్తామని ఎస్సై చెప్పినట్లు తెలిపారు.ఈ ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల కెమెరాలు పనిచేస్తున్నా, మండల కేంద్రం అమరచింతలో పాత కెమెరాలు పనిచేయకపోవడం, కొత్తవి ఏర్పాటు కాకపోవడం విమర్శలకు తావిస్తోంది. దొంగతనాలు, ఇతర అవాంఛనీయ ఘటనల్లో నిందితుల గుర్తింపునకు కెమెరాలు ఉపయోగపడతాయని, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేయించి, అవసరమైన చోట్ల నాణ్యమైన కెమెరాలు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు, వర్తక వ్యాపారులు కోరుతున్నారు.

గద్దర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

నమాజ మార్పు కోసం గద్దర్ చేసిన పోరాటం మరువలేనిది

ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి



మన తెలంగాణ/అచ్చంపేట: ప్రజా యుద్ధనౌక, ప్రజాగాయకుడు, పీడిత ప్రజల గొంతుకగా నిలిచిన దివంగత గద్దర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అచ్చంపేట పట్టణంలో ఆదివారం జరిగిన గద్దర్ విగ్రహావిష్కరణ సభలో వారు ప్రసంగించారు. గద్దర్ తన పాటల ద్వారా అసమానతలు, అన్యాయాలు, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని, ఆటపాటలతో సామాన్యుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న గొప్ప ప్రజా కళాకారుడని పేర్కొన్నారు. ఆయన పాటలు వినోదానికే పరిమితం కాకుండా ప్రజలను చైతన్యవంతులను చేసి హక్కుల కోసం పోరాడే స్ఫూర్తిని నింపాయని తెలిపారు. జీవితాంతం పేదలు, బడుగు బలహీన వర్గాలు, అణగారిన ప్రజల పక్షాన నిలిచి గళం వినిపించారని గుర్తు చేశారు.ప్రజా సమస్యలను తన గానంతో ప్రపంచానికి చాటిచెప్పిన గద్దర్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.అచ్చంపేటలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఆయనకు ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. గద్దర్ పాటల ద్వారా రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేశారని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం నింపారని, రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ అందాలని ఆకాంక్షించారని తెలిపారు. అణగారిన వర్గాల సమస్యలను గీతాల ద్వారా సమాజం ముందుంచారని, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం కోసం పోరాడారని పేర్కొన్నారు. ఆయన పాటలు ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని, పోరాట స్ఫూర్తిని పెంచాయని, గద్దర్ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజా హక్కుల సాధనకు ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని చెప్పారు. గద్దర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పాటలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు.అంతకుముందు కళాకారులు పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కూతురు డాక్టర్ వెన్నెల, ప్రజా కవి, కళాకారుడు సంజీవ్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ జక్క గోపాల్, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు గంటల మోహన్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్ గౌడ్, కాశన్న యాదవ్, లక్ష్మణ శర్మ, గద్దర్ అభిమానులు, ప్రజా కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శ్రామిక ఐక్యతతోనే సమసమాజం

డిసెంబర్ 29న ‘చలో హైదరాబాద్’కు తరలిరావాలని సీహెచ్. రాంచందర్ పిలుపు



మన తెలంగాణ/అమరచింత: శ్రామిక, కర్షక, పేదల ఐక్యతతోనే దోపిడీ రహిత సమసమాజ స్థాపన సాధ్యమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ తెలంగాణ రాష్ట్ర నాయకులు కేజీ రామచంద్ర అన్నారు. ఆదివారం మార్క్స్ భవన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్లీనం సమావేశానికి హనుమంతు, పి. అరుణ్ కుమార్, సి. వెంకటేష్ అధ్యక్షత వహించారు. పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు, రైతులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని రామచంద్ర పిలుపునిచ్చారు.కారల్ మార్క్స్ 1848 కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పిన శ్రామిక ఐక్యతతో కార్మిక, కర్షక వర్గాలను సంఘటితం చేయాలన్నారు. దేశ సంపదను సృష్టించే శ్రామికుల శ్రమను పెట్టుబడిదారులు దోచుకుంటున్నారని విమర్శించా రు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. కృష్ణ కేంద్ర బీజేపీ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమైందని, కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలు మారుస్తోందని ఆరోపించారు. నిరుద్యోగం, కనీస వేతనాల అమలు, రైతులకు గిట్టుబాటు ధర, మైనారిటీలు, దళితులపై దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం మానుకోవాలని ప్రభుత్వాలను హెచ్చరించారు.
ఉమ్మడి జిల్లా కార్యదర్శి సీహెచ్. రాంచందర్ బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 29న ‘చలో హైదరాబాద్’కు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.జిల్లా నాయకులు కే రాజన్న, సి. హన్మంతు, పి. అరుణ్‌కుమార్, సి. వెంకటేష్ అధ్యక్షతన ప్లీనంలో జిల్లా, డివిజన్, సబ్‌డివిజన్ నాయకులు, కళాకారులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSAR బ్రాంచ్ సం. 3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500029. ఇ-మెయిల్ - vjahyd@bankofbaroda.co.in

SARFAESI చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం -4ఎ మరియు 8ఎ (రూల్ 9(1) నిబంధన చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, హైదరాబాద్** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయ స్వాధీనము చేసుకొని, రుణగ్రహీత/ల హామీదారు/లు తనఖాదారు/లు : శ్రీ అల్ల నాగ సాయి ప్రమయ్ తండ్రి ఎ. రామశేషయ్య, చిరునామా: 5-6-17, యాక్సిస్ బ్యాంక్ దగ్గర, బొట్టుగూడ, ప్రకాశం బజార్, నల్గొండ-508 001. హామీదారులు: 1) అల్ల రామశేషమ్మ తండ్రి వెంకటేశ్వర రావు, చిరునామా: 20-48, ఇస్నాపూర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా-508 207, 2) శ్రీ నానావత్ రవి చిరునామా: 4-41, బొంపల్లి, రంగారెడ్డి జిల్లా, 3) నానావత్ మోతీలాల్ చిరునామా: 4-41, బొంపల్లి, రంగారెడ్డి జిల్లా, 4) శ్రీ విస్సావత్ రత్న బాబు చిరునామా: 4-25, సతురోనిపల్లి, కొల్లూరు గ్రామం, నవాబ్‌పేట మండలం, మహబూబ్ నగర్, జిల్లా, తెలంగాణ-509202. 2) శ్రీ అల్ల రామశేషయ్య తండ్రి వెంకటేశ్వర్ రావు, హెచ్. నెం.20-48, ఇస్నాపూర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా.-508207. హామీదారులు: 1) శ్రీ అల్ల నాగ సాయి ప్రమయ్, తండ్రి ఎ. రామశేషయ్య, 5-6-17, యాక్సిస్ బ్యాంక్ దగ్గర, బొట్టుగూడ, ప్రకాశం బజార్, నల్గొండ-508001, (2) శ్రీ నానావత్ రవి, హెచ్.నెం.4-41, బొమ్మ మందలం, మోతీపల్లి, రంగారెడ్డి. హెచ్.నెం.4-41, బొమ్మ మందలం, బొంపల్లి, రంగారెడ్డి జిల్లా, (4) శ్రీ విస్సావత్ రత్న బాబు, హెచ్.నెం.4-25, సతురోనిపల్లి, కొల్లూరు గ్రామం, నవాబ్‌పేట మండలం, మహబూబ్ నగర్, జిల్లా, తెలంగాణ-509202. (3) శ్రీ కండుల రామకృష్ణ, ఇంటి నం. 18-686, ఎ.రీజీ 309, రాఘవేంద్ర కాలనీ, ఆశీర్ నగర్, మిర్యాలగూడ, జిల్లా నల్గొండ-508207. హామీదారులు: (1) శ్రీ అల్ల నాగ సాయి ప్రమయ్ తండ్రి ఎ. రామశేషయ్య 5-6-17, యాక్సిస్ బ్యాంక్ దగ్గర, బొట్టుగూడ, ప్రకాశం బజార్, నల్గొండ-508001, (2) శ్రీ నానావత్ రవి, హెచ్.నెం.4-41, బొమ్మ మందలం, బొంపల్లి, రంగారెడ్డి జిల్లా, (3) శ్రీ నానావత్ మోతీలాల్, హెచ్.నెం.4-41, బొమ్మ మందలం, బొంపల్లి, రంగారెడ్డి జిల్లా, (4) శ్రీ విస్సావత్ రత్న బాబు, ఇంటి నం.4-25, సతురోనిపల్లి, కొల్లూరు గ్రామం, నవాబ్‌పేట మండలం, మహబూబ్ నగర్, జిల్లా. తెలంగాణ-509202. (3) శ్రీ కండుల రామకృష్ణ, ఇంటి నం.18-686, ఇంటి నం. 309, రాఘవేంద్ర కాలనీ, ఆశీర్ నగర్, మిర్యాలగూడ, జిల్లా నల్గొండ-508207. హామీదారులు: (1) శ్రీ అల్ల నాగ సాయి ప్రమయ్ తండ్రి ఎ. రామశేషయ్య 5-6-17, యాక్సిస్ బ్యాంక్ దగ్గర, బొట్టుగూడ, ప్రకాశం బజార్, నల్గొండ-508001, (2) శ్రీ అల్ల రామశేషమ్మ, తండ్రి వెంకటేశ్వర్ రావు, ఇంటి నం.20-48, మిస్టర్ నం.20-48 జిల్లా-508207, (3) శ్రీ నానావత్ రవి, హెచ్.నెం.4-41, బొమ్మ మందలం, బొంపల్లి, రంగారెడ్డి జిల్లా, (4) నానావత్ మోతీలాల్, హెచ్.నెం.4-41, బొమ్మ మందలం, బొంపల్లి, రంగారెడ్డి జిల్లా, (5) శ్రీ విస్సావత్ రత్నబాబు, హెచ్.నం. 4-25, సతురోనిపల్లి, కొల్లూరు గ